BHARATH SAMACHAR DIGITAL

10, ఏప్రిల్ 2026, శుక్రవారం భారత్ సమాచార్

ఈ నెల 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష



భారత్ సమాచార్.నెట్, మహబూబాబాద్ జిల్లా: తెలంగాణ రాష్ట్ర మోడల్ పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్ష ఈ నెల 19న జరగనున్నట్లు నెల్లికుదురు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు తెలిపారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను ఈ నెల 10వ తేదీ నుంచి వెబ్‌సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని సూచించారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. 100 మార్కుల అబ్జెక్టివ్ విధానంలో జరిగే ఈ పరీక్షకు విద్యార్థులు ఓఎంఆర్ షీట్లపై సమాధానాలు గుర్తించాల్సి ఉంటుంది. పరీక్ష రాసేవారు గంట ముందుగానే హాల్ టికెట్, ఎగ్జామ్ ప్యాడ్, బాల్ పెన్నులతో పరీక్షా కేంద్రాలకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ కోరారు.

© 2026 Bharath Samachar